## క్లుప్తంగా

### పంటలను రక్షించుకోవాలి



వరి చేలు పరిశీలిస్తున్న ఏడీఏ ఎల్లయ్య

నాంపల్లి : వేసవి కాలంలో వరి పంటను చలినుంచి కాపాడుకోవడానికి జాగ్రత్తలు పాటించాలని మునుగోడు డివిజన్ ఏడీఏ ఎల్లయ్య రైతులకు సూచించారు. గురువారం నాంపల్లిలో వరి చేలను ఆయన పరిశీలించి మాట్లాడారు. చలి తీవ్రతతో వరి గానీ, నారు గానీ ఆకులు ఎర్రబడితే నీటిని మొత్తం తీసి కొత్తగా నీటిని పెట్టి ఝిడలఫార్మలా–4 మందు 2 గ్రాములు, లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నాంపల్లి సాయికుమార్, అనూష, రైతులు నీలకంఠం వెంకటయ్య, వడకొండ జంగయ్య తదితరులు ఉన్నారు.

### బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య

నల్లగొండ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఏపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపెల్లి అంజి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల వెంకటేశ్, ఐతగోని జనార్దన్ గౌడ్, సింగం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

### అంగన్‌వాడీలో అన్నప్రాసన



అన్నప్రాసన నిర్వహిస్తున్న సర్పంచ్ సుధాకర్

మర్రిగూడ : మండలంలోని కుదభాక్షపల్లి పరిధిలోగల బండకందితండా అంగన్‌వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా గురువారం అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమానికి మద్దతు



మంద కృష్ణమాదిగను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్

చిట్యాల : అనాథ బాలల పరిరక్షణకు ఎంఎస్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ మద్దతు తెలిపారు. చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మంద కృష్ణను కలిసి ఉద్యమ కార్యాచరణకు తనవంతుగా పదివేల నూటా పదహారు రూపాయలను అందజేశారు. డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పోకల యేసు కూడా మంద కృష్ణను కలిసి ఉద్యమానికి మద్దతు తెలిపారు.

### అక్షర స్కూల్ విద్యార్థికి రాష్ట్రస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న విద్యార్థి రఘువర

నల్లగొండ టౌన్ : నల్లగొండ పట్టణంలోని అక్షర హైస్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి చక్రవర్తుల రఘువర బుధవారం భద్రాచలంలో జరిగిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వర నీరాజనంలో పాల్గొని అవార్డు అందుకున్నాడు. విద్యార్థి పాడిన పాటలకు నిర్వాహకులు రాష్ట్రస్థాయి బంగారు బతుకమ్మ అవార్డు–2022 అందజేసి కళాసామ్రాట్ బిరుదుతో సత్కరించారు. అవార్డు సాధించిన రఘువరను పాఠశాల చైర్మన్ కక్కిరేణి లక్ష్మీనారాయణ, డైరెక్టర్ పోలోజు నాగేందర్, ప్రిన్సిపాల్ అనూష, ఉపాధ్యాయులు అభినందించారు.

# ‘కంటి వెలుగు’ దేశానికే ఆదర్శం

- కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు
- 18 ఏళ్లు పైబడిన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు



నల్లగొండలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మునుగోడులో కంటి అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



చండూరు : కొండాపురం గ్రామంలో కంటి అద్దాలు అందజేస్తున్న జెడ్పీటీసీ కర్నాటి



చిట్యాల : కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకటరెడ్డి



కట్టంగూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నార్కట్‌పల్లి : అక్కెనపల్లిలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్



కేతేపల్లిలో కంటి అద్దాలు అందజేస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

కేతేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాజ్యసభ సభ్యుడు, బీఆర్‌ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. కేతేపల్లిలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎంపీ కంటి పరీక్షలు చేయించుకున్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతిఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేస్తామని తెలిపారు. ఆర్డీఓ జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, వైస్ ఎంపీపీ చినబొస్క మాధవి, మండల కోఆప్షన్ సభ్యుడు అవ్వారి శౌరయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ రంజిత్‌కుమార్, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, తహసీల్దార్ డి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భాగ్యమతి, మండల వైద్యాధికారి అర్చన, హెల్త్ సూపర్‌వైజర్ జగదీశ్‌రెడ్డి, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి**

కంటి పరీక్షలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శిబిరాల వద్ద ఏర్పాట్లు చేయాలని డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు, కంటి వెలుగు నోడల్ ఆఫీసర్ వేణుగోపాల్‌రావు సిబ్బందిని ఆదేశించారు. కేతేపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం వారు సందర్శించారు. వైద్యాధికారి సుజాత, సీహెచ్‌ఓ సుందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

**నల్లగొండలో..**

నల్లగొండ టూటౌన్ : కంటి సమస్యలకు పరిష్కారం చూపించేందుకు కేసీఆర్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి గురువారం నల్లగొండ పట్టణంలోని 42వ వార్డులో గల ఐఎంఏ భవన్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం 100 రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం కోసం జిల్లావ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి డాక్టర్ స్నిగ్ధమల్లిక కంటి పరీక్షలు చేశారు. కంటి వెలుగు కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండల్‌రావు రచించి, గానం చేసిన పాటను కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వీ. రమణాచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**తిప్పర్తిలో..**

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్నినల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీలింగారావు, డీసీసీబీ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, డాక్టర్ ప్రదీప్‌కుమార్, సర్పంచ్ రొట్టెల రమేష్, కందుల లక్ష్మయ్య, సీహెచ్‌ఓ సోమయ్యలు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని దండెంపల్లి, కనగల్ మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. సర్పంచ్ చింత పుష్ప, ఆలకుంట్ల నాగరత్నం రాజు, దేప వెంకట్‌రెడ్డి, గాదె రాంరెడ్డి, వెంకటేశం, శ్రవణ్, కరీం పాష, సహదేవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యం**

మునుగోడు : రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసం సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన ప్రారంభిచి మాట్లాడారు. మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచి 24 గంటల వైద్య సేవలు అందేలా కృషి చేస్తానన్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి, జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణిరవి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీలు శ్రావణినాగరాజు గౌడ్, నిర్మలశతర్‌బాబు, ఎంపీడీఓ జానయ్య, తహసీల్దార్ కృష్ణారెడ్డి, వైద్య అధికారులు పాల్గొన్నారు.

చండూరు : కొండాపురం, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రారంభించారు. సర్పంచులు వెంకట్‌రెడ్డి, బరిగెల యాదమ్మ, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, ఏపీఓ స్వరూపరాణి, డిప్యూటీ తహసీల్దార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ, ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ కుంభం విజయ, తహసీల్దార్ ఎల్‌బీశాస్త్రీ, ఎంపీడీఓ శేషుకుమార్, వైద్యాధికారి డాక్టర్ ఇక్బాల్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి, మర్రిగూడ గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, వైద్యులు దీపక్, తరుణ్, ఎంపీఓ ఝాన్సీ, సర్పంచ్‌లు నల్లా యాదయ్య, కల్లు స్వాతినవీన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద, మండల కోఆప్షన్ మెంబర్ యాకుబ్‌అలీ పాల్గొన్నారు.

**అంధత్వం లేని సమాజం కోసమే..**

నార్కట్‌పల్లి : అంధత్వం లేని సమాజం ఏర్పాటుచేయడం కోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, కొండపాకగూడెం గ్రామాల్లో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించగా, అక్కెనపల్లి గ్రామంలో జెడ్పీ చైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీఓ యాదగిరి, తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీటీసీలు రాజిరెడ్డి, సావిత్రి కుమారస్వామి, అంజయ్య, సర్పంచ్‌లు పుష్పలతశంకర్, మల్లేషం, చంద్రశేఖర్, మాధవినర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైద్యాధికారులు అరుంధతి, సారసుల్తానా, శ్రీనివాస్, సీహెచ్‌ఓ బడుగు శ్రీరాములు వినయ్‌కుమార్, రవి ఉన్నారు.

నకిరేకల్ : మండలంలోని ఓగోడు, నడిగూడెం గ్రామాల్లో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అబ్బగోని లక్ష్మీశ్రీనివాస్, మాద నాగరాజు, ఎంపీటీసీ లోడె సాగర్, డాక్టర్ యోగస్వీ, రాపోలు రవి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వెలిమినేడు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, చిట్యాల, వెలిమినేడు పీహెచ్‌సీ వైద్యాధికారులు కిరణ్‌కుమార్, నర్సింహ, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్య, ఎంపీటీసీ దేశబోయిన స్వరూపనర్సింహ, ఎంపీఓ పద్మ పాల్గొన్నారు.

**కట్టంగూర్‌లో..**

కట్టంగూర్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. కట్టంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ముందుగా కట్టంగూర్ జీపీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య ప్రారంభించారు. అదేవిధంగా డీఆర్‌డీఓ కాళిందిని, డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు వేర్వేరుగా కంటి వెలుగు శిబిరాలు పరిశీలించారు. జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, సర్పంచ్ చెనగోని సతీష్, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ప్రాథమిక వైద్యాధికారి శ్వేత తదితరులు ఉన్నారు.

శాలిగౌరారం : మండలంలోని జాలోనిగూడెం, ఆకారం గ్రామాల్లో గురువారం ప్రారంభమైన కంటి వెలుగు కేంద్రాలను జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు పరిశీలించారు. మండల వైద్యాధికారి వెంకన్న, ఎంపీడీఓ లక్ష్మయ్య, సర్పంచ్‌లు షేక్ ఖాసీంబీ, కందాల సమరంరెడ్డి, ఎంపీటీసీలు వలిశెట్టి చంద్రకళ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, వైద్య సిబ్బంది తదతరులు ఉన్నారు.

### గ్రంథాలయానికి హైస్పీడ్ ఇంటర్‌నెట్ సౌకర్యం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంప్‌లో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయానికి బీఎస్‌ఎన్‌ఎల్ ఏజీఎం అంజయ్య, ఏఈ వెంకటేశ్వర్లు సహకారంతో లయన్స్‌క్లబ్ ద్వారా గురువారం హైస్పీడ్ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పీడీజీ ముడుంబై రామానుజాచార్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, పాశం రవీందర్‌రెడ్డి, కోలా సైదులు, పాశం మాదవరెడ్డి, గుండా రామారావు, గుండా రాంబాబు తదితరులున్నారు.

### అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ : గుర్రంపోడు మండలానికి చెందిన ఓ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని అన్నారు. గురువారం ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వేములపల్లి మండల కేంద్రంలో అత్యాచార నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి చల్లబొట్ల చైతన్య, ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, కోటేష్, వెంకటేశం, రజియా, నర్సమ్మ, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి**

మిర్యాలగూడ అర్బన్ : బాలిక మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్, ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని బాలికల వసతి గృహంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ మైనర్ బాలికను దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్‌నాయక్, వీరన్న, ఉపేందర్, అహల్యారెడ్డి తదితరులున్నారు.

# యాసంగిలో పెరిగిన వరిసాగు

- భూగర్భ జలాలు పెరగడంలో వరిపై ఆసక్తి
- యంత్రాలతో నాటు వేయిస్తున్న రైతులు



మునుగోడులో వరినాటు వేస్తున్న కూలీలు



యంత్రంతో నాటు వేస్తున్న రైతులు

మునుగోడు : ఈ ఏడాది వర్షాలు బాగా కురవడంతో మునుగోడు మండలంలోని చెరువులు, కుంటల్లో నీరు చేరి భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో రైతులు ఈ యాసంగి సీజన్‌లో వరి పంటను అధికంగా సాగు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు రైతులు నాట్లు వేయగా, మరి కొంతమంది రైతులు వానాకాలంలో పత్తి పంట సాగు, చేసి దానిని తొలగించి ఇప్పుడు వరి సాగు చేస్తున్నారు.

**ఇప్పటికే 9వేల ఎకరాలకు పైగా సాగు**

మండలవ్యాప్తంగా ఉన్న 26 గ్రామ పంచాయతీల్లో 49,550 ఎకరాల సాగు భూమి ఉంది. ఆ భూమిలో 17,550 మంది రైతులు ప్రతిఏటా పత్తి, వరి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. గత వానాకాలంలో రైతులు మండలవ్యాప్తంగా 35వేల ఎకరాల్లో పత్తి, 8129 ఎకరాల్లో వరి సాగు చేశారు. యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు దాదాపు 9 వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. మరో 15 రోజుల్లో ఇంకా 500 నుంచి 1000 ఎకరాల వరకు వరిసాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు. వానాకాలం సీజన్ కంటే అదనంగా మరో రెండు వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది యాసంగిలో 8102 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు.

**సాగు విస్తీర్ణం పెరడానికి కారణాలు ఇవీ..**

గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరడంతో ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. గతంలో వర్షాకాలంలో మాత్రమే పారే మునుగోడు పెద్ద వాగు.. ఇప్పటికీ జాలు నీరు పారుతుండడంతో ఆ వాగును ఆనుకుని ఉన్న దాదాపు 10 గ్రామాల్లోని రైతులు వాగులోని బోర్ల ద్వారా నీరు పారిస్తున్నారు. వరినాటు యంత్రాలు అందుబాటులోకి రావడం, గతంలో కంటే ధాన్యం ధర క్వింటాలుకు రూ.200లకు పైగా పెరడంతో వరి పంట ద్వారా తమకు ఆదాయం అధికంగా వస్తుందని ఈ సీజనల్‌లో వరి సాగు అధికంగా చేస్తున్నారు.

**నూతన పద్ధతులు పాటిస్తున్నారు**



రైతులు నూతన పద్ధతులు పాటిస్తూ వ్యవసాయం చేస్తున్నారు. కొందరు రైతులు యంత్రాల ద్వారా సాగు చేస్తుండగా మరికొందరు డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిలో సాగు చేశారు. దీంతో గతంలో కంటే దాదాపు ఇప్పటివరకు 1500 ఎకరాల్లో వరి సాగు పెరిగింది. ఇప్పటికే దాదాపు 9వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారు.

– ఎస్. శ్రీనివాస్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారి

**ఆరు ఎకరాల్లో వరి పంట సాగు చేశా**



నాకు మొత్తం 10 ఎకరాల భూమి ఉంటే ఈ యాసంగిలో 6 ఎకరాలకుపైగా వరి పంట సాగు చేశా. గతంలో కంటే ఈ ఏడాది బోర్లలో నీరు అధికంగా ఉండి నీరు పుష్కలంగా పోస్తున్నాయి. మా భూముల్లో వరి పంట సాగు చేస్తేనే అధిక దిగుబడి వస్తుంది. ఇతర ఏ పంటలు వేసినా కనీసం ఖర్చులు కూడా రావడం లేదు.

– తాటికొండ సైదులు, రైతు చీకటిమామిడి

### నిధులు విడుదల చేయాలి

నల్లగొండ టూటౌన్ : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు విడుదలచేయాలని బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ పాషా డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మోర్చా పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఓట్ల కోసం వాడుకుంటూ వారి సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. అర్హులైన మైనార్టీలకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మైనార్టీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కేంద్రం మైనార్టీలకు అనేక పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. ఈ సమావేశంలో జావిద్, సయ్యద్ అబ్రార్, రెహమన్, యూసుఫ్, షరీఫ్ పాల్గొన్నారు.

# వెండి పాదుకలకు అభిషేకాలు



పాదుకలకు అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

నకిరేకల్ : అయోధ్య రామమందిరంలో ప్రతిష్ఠాపన చేయనున్న స్వామివారి వెండి పాదుకలు వివిధ పీఠాధిపతులతో అభిషేకం నిర్వహించుకుని గురువారం నకిరేకల్‌కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజనలు, మహిళల కోలాటాల ప్రదర్శన మధ్య పాదుకలను ఊరేగించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, ఆలయ చైర్మన్ గజ్జల సూర్యప్రకాష్, వీరవెల్లి రఘునాథ్, కోటగిరి శ్రీనివాస్, గుర్రం అంతయ్య, కందాల లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థి ఎంపిక



కట్ట అఖిల్‌నందన్

చిట్యాల : పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కట్ట అఖిల్ నందన్ నల్ల గొండ జిల్లా హాకీ జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు ఆ పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణు గోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీన నల్లగొండలో మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన పోటీల్లో అఖిల్‌నందన్ ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 21, 22, 23వ తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని నందిగామలో జరగనున్న రాష్ట్ర స్థాయి హాకీ సబ్‌జూనియర్ పోటీల్లో అఖిల్‌నందన్ పాల్గొంటాడని తెలిపారు. అఖిల్‌నందన్‌ను ఆ పాఠశాల చైర్మన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, ఏఓ పోలా గోవర్దన్, పీఈటీ గంగాపురం రాము అభినందించారు.

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి అంత్యక్రియలు

కట్టంగూర్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి గురువారం నకిరేకల్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణం షబ్బీర్‌సాబ్ వీధికి చెందిన రాకేష్ (28) ఈ నెల 16న తన స్నేహితుడైన వలిశెట్టి సాయిసందీప్‌తో కలిసి హైదరాబాదు నుంచి విజయవాడకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామశివారులోకి రాగానే ప్రమాదవశాత్తు బైక్ డీవైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెనకాల కూర్చున్న రాకేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి తల్లిదండ్రులు, బంధువులు లేకపోవడంతో మూడు రోజులుగా మృతదేహం నకిరేకల్ మార్చురీ గదిలో ఉంచారు. గురువారం కట్టంగూర్ పోలీసులు మృతదేహాన్ని నకిరేకల్ మున్సిపాలిటీకి అప్పగించగా సిబ్బంది రాకేష్‌కు అంత్యక్రియలు నిర్వహించారు.


### వాసవి వనితా క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవి వనితా క్లబ్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి, బొల్లం శోభాకృష్ణమూర్తి, ఉప్పల వెంకటరమణ సమక్షంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కందగట్ల శ్వేత, కార్యదర్శిగా వాడకట్టు రాధిక, కోశాధికారిగా కందగట్ల భవా నిలు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

### బహుమతులు అందజేత



బహుమతులను అందజేస్తున్న సీఐ

చండూరు : జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చండూర్ సర్కిల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. మొదటి బహుమతి మస్న మల్లికార్జున్–పిట్టల రాంబాబు సాధించగా ద్వితీయ బహుమతి బూతరాజు దశరథ–చిట్టిప్రోలు శివ సాధించారు. విజేతలకు బహుమతులను సీఐ అశోక్‌రెడ్డి, ఎస్‌ఐ నవీన్‌కుమార్ అందజేశారు. గానుగు శ్రీను, మాదగోని శ్రీను, కారింగు రామ్మూర్తి, మద్ది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలి

కేతేపల్లి : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ అన్నారు. బాలల హక్కుల సంరక్షణ, భద్రతపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆయన కేతేపల్లిలో ఆవిష్కరించి మాట్లాడారు. 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకున్నా, బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రుల సంరక్షణ లేక భద్రత అవసరమైన బాలలను గుర్తించి చైల్డ్‌లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, చీకటిగూడెం సర్పంచ్ కోట వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ నర్మదనాగేశ్వరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీ టీచర్లు ఫాతిమా, సుజాత, లక్ష్మి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్